విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 13, ఏప్రిల్ 2024

స్వీప్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-నంద్యాల: ఆధునికప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరు ఉత్సాహంచూపి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఓటర్లను చైతన్యవంతం చేసి ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వీప్ కార్యక్రమం ద్వారా అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలు, మురికి వాడలు, గిరిజన తండాలలో ఓటింగ్ శాతాన్ని పెంచాలన్న ప్రధాన ఉద్దేశంతోనే స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటర్ల చైతన్య అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటు వేయడంతో కలిగే ప్రయోజనాలు, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతపై స్థానిక ప్రజలకు ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ర్యాలీలో స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు, ప్రజలను భాగస్వాములు చేస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయించారు.

ఇంటర్ ఫలితాల్లో వెనుకంజ

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: ఇంటర్ పరీక్షఫలితాల్లో స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు వెనుకంజ వేశారు. ద్వితీయ సంవత్సరంలో 17 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా కేవలం ఏడుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే మొదటి సంవత్సరంలో 21 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా కేవలం 8 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఇసి, గ్రూపులుండగా,బైపీసీ గ్రూపులో కేవలం ఒక్క విద్యార్థిని మాత్రమే ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు పథకం ద్వారా కోట్లాది రూపాయలు వ్యయం చేసి విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులతో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ప్రవేశపెట్టింది. అందుకు అనుగుణంగా బైజుస్ కంటెంట్‌తో కూడిన ట్యాబులను విద్యార్థులకు అంద జేస్తున్నారు. ఫలితాల్లో మాత్రం విద్యార్థులు రాణించలేకపోతున్నారు. ఈ విద్యార్థులు మోడల్‌స్కూల్‌కు అనుబంధంగా ఉన్న హాస్టల్‌లో ఉంటూ విద్యానభ్యసిస్తున్నారు. ఇందుకు కారణం ఉపాధ్యాయుల పనితీరా, హాస్టల్ వార్డెన్ పర్యవేక్షణ లోపమా లేక విద్యార్థులు పాఠశాలకు సరిగా హాజరు కాకపోవడమా ఫలితాల్లో వెనుకంజ వేయడానికి పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

కె.వి.సుబ్బారెడ్డి విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో పట్టణానికి చెందిన కె.వి.సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి జయకేతనం ఎగరవేశారు. అందులో భాగంగా ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో కార్తీక 1000కి 970, అశ్విని 968, బైపీసీ విభాగంలో అజయ్ ప్రవీణ్ 965, రషీదా మరియు సుధాశ్రీలు 954 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో మగ్దుమ్ మొహిద్దిన్ 470కి 457, జ్యోతి 454 మార్కులు సాధించింది.బైపీసీ విభాగంలో రాజేశ్వరి 440కి 420, షరీఫ్ 392 మార్కులు సాధించాడు. సీఈసీ విభాగంలో దీప్తి 500కి 455, ధరణి 438 మార్కులు సాధించింది. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర రెడ్డి అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో జూనియర్ కాలేజ్ విజయకేతనం

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్య కోర్సులలో మొదటి సంవత్సరం మార్కులు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 500లకు తాజ్‌రిన్-478, ఎంపీహెచ్ డబ్ల్యు.డి.రేష్మ-466, సీపీఅండ్ఎంకే రాణి-460, సీఎస్ఈ అనిల్-414, సెరికల్చర్ సిసింద్రీ-449 మార్కులు బిఅండ్ఆర్ నిలిచారు. సీనియర్ ఇంటర్‌లో 1000కి షాహిద్, 813, ఎంపీసీలో జైమనోజ్, 844, బైపీసీ.. వి.భూమిక, 726, సీఈసీ సాయిగాయత్రి, 858, హెచ్ఈసీ హేమావతి, బిందు 931, ఎంపీహెచ్ డబ్ల్యు ప్రవళిక 916, ఎంపీ అండ్ఎం హర్షవర్ధన్, 916, సీఎస్‌సీ శ్రావణి,803, బిఎస్ఆర్ ఎం రత్నమ్మ 816 సెరికల్చర్ మార్కులు సాధించారు.

వైసీపీని వీడి టీడీపీలోకి

విశాలాంధ్ర-బనగానపల్లె: స్థానిక పార్టీ కార్యాలయంలో కొలిమిగుండ్ల మండలం కమ్మవారిపల్లికు చెందిన వైసీపీ కీలక నాయకులు, కార్యకర్తల తదితర 15 కుటుంబాలు బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. నారాయణస్వామి, వెంకటేశ్వర్లు, ఓ. రమణ, ఆర్. రమణ, హాజీ వలీ, వడ్డే శ్రీను, గురుచంద్ర, తదితర 15 కుటుంబాల వారికి బీసీ జనార్థన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి చెందాలి అంటే అది ఒక్క బీసీ తోనే సాధ్యమని అందుకనే వైసీపీని వీడి బీసీ సమక్షంలో టీడీపీలో చేరటం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని, బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్ రెడ్డిని గెలిపించుకోవడమే తమ ధ్యేయమని ప్రకటించారు. పట్టణంలోని కరీంబాగ్ నందు ప్రజాగళం కార్యక్రమంలో బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

అభివృద్ధి..సంక్షేమం జోడు గుర్రాలాంటివి

విశాలాంధ్ర-నంద్యాల: అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల్లాగ పరుగెడితేనే రాష్ట్రం ముందుకు సాగుతుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిని విస్మరించి, కేవలం సంక్షేమంతో ఇదేళ్ళు కాలం గడిపాడని, దీంతో 30 ఏళ్ళు రాష్ట్ర అభివృద్ధి వెనక్కు వెళ్లిందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.శుక్రవారం నంద్యాల లోక్‌సభ టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో బండి ఆత్మకూరు మండలం పెద్ద దేవళాపురం గ్రామానికి చెందిన క్రిష్ణనాయక్ ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు వైసీపీని వీడి బైరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, మనోహర్ చౌదరి, సురేష్‌రెడ్డి, సంత జుటూరు లాయర్ కృష్ణారెడ్డి, బాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీరారెడ్డిపల్లెలో వైసీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని వీరారెడ్డిపల్లె గ్రామంలో గంగుల సారికమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ మంధాల రాధిక శివారెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరరారు. ఆళ్ళగడ్డ శాసన సభ్యుడు గంగుల. బ్రిజేంద్రారెడ్డి (నాని) సతీమణి గంగుల సారికమ్మకు సర్పంచు దంపతులు రాధిక శివారెడ్డి ఘన స్వాగతం పలికారు.మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సమస్త జీవులకు నీరే ప్రాణాధారం- బ్రహ్మానందచారి

విశాలాంధ్ర-బనగానపల్లె: మండలం పరిధిలోని పలుకూరు గ్రామంలో స్థానిక రామాలయంలో జెకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో భక్తిదాయకమైన పుస్తకాలు పంపిణీ, నీటి యొక్క విశిష్టత పై సదస్సు ఏర్పాటు చేశారు. ఈసదస్సునుద్దేశించి బ్రహ్మానందచారి మాట్లాడుతూ సమస్త జీవులకు నీరే ప్రాణాకరమని అటువంటి నీటిని ప్రతి ఒక్కరు పొదుపుగా వాడాలని అన్నం లేకపోయినా కొద్ది రోజులు బ్రతకవచ్చని నీరు లేకపోతే కష్టమని నీటి యొక్క విశిష్టత గురించి ప్రాథమిక స్థాయి నుంచి డిగ్రీ వరకు పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వానికి బ్రహ్మానంద చారి విజ్ఞప్తి చేశారు. రైతులు కూడా బిందు సేద్య పద్ధతులు అనుసరించాలని వాటి ప్రాధాన్యత వాటికి సంబంధించినటివి ప్రభుత్వం కూడా వసతులు కల్పించాలని కోరారు. ప్రతిఒక్కరూ కూడా ఇంకుడు గుం తలు నిర్మించాలని 10 చెట్లను నాటి సంరక్షించాలని బ్రహ్మానందచారి విజ్ఞప్తి చేశారు.భక్తికి సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేశారు.భక్తబృందం కేశ వెంకట సుబ్బయ్యగౌడు, బాలహనుమంతు, సావిత్రి, రవణమ్మ, భక్త బృందం పాల్గొన్నారు.

రూ.20 లక్షల్లో ఇసుకపల్లె వాట ఎక్కడ- సీపీఐ

విశాలాంధ్ర -శిరివెళ్ల : మండల పరిధిలోని చెన్నూరు గ్రామ పంచాయతీ మజారా గ్రామం అయినటువంటి ఇసుకపల్లె గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోక వెనుక బాటుకు గురవుతున్నదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) ఆళ్లగడ్డ అధ్యక్ష కార్యదర్శులు కే.పెద్దిరెడ్డి, జి.మధులు. ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు పేర్కొంటూ ఇసుక పల్లెకు చెన్నూరుకు మజారా గ్రామం కావడంతో గ్రామంలో అభివృద్ధి కుంటు పడుతున్నదని ఎలాంటి అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టకుండా పంచాయతీ అధికారులు పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కనీసం గ్రామ పంచాయతీ, తీర్మాణలలో కూడా మజారా పల్లెల సమస్యలు చర్చకు రావడం లేదనీ.. గ్రామ సభ తీర్మాణాలు చేయడం లేదన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయతీకి 'ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి రూ.20.లక్షల నిధులు మంజూరు చేసి 5 రకాల పనులలో భాగంగా చెన్నూరుకు సంబంధించి సీసీ రోడ్లకు 13.లక్షలు, మోత్కలపల్లెకి రూ.70 వేలు ఖర్చు చేసీ మజార గ్రామం అయిన ఇసుకపల్లెను విస్మరించారన్నారు.మజారా గ్రామాలు అభివృద్ధికి దూరమా అని ప్రశ్నిస్తూ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యం గ్రామ అభివృద్ధికి పాటు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 500 పైబడి ఓటర్లు ఉన్న ప్రతి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని. సీపీఐ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యం.లింగయ్య, వై.పెద్ద నారాయణ, సి.చిన్నయ్య, కే.పాములేటి, యస్. రామలింగం జి.దాసారయ్యలు పాల్గొన్నారు.

పెద్ద ఓబులేసుది సాధారణ మరణం కాదు

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని నగళ్లపాడుకి చెందినపెద్దఓబులేసు (38) ఈనెల 1న కడప జిల్లా రాజుపాలెం మండలం కూలూరు సమీపంలో ట్రాక్టరు ప్రమాదం మృతి చెందాడని, ప్రమాదవశాత్తు జరిగిందని చెబుతున్నారని, వాస్తవానికి రాత్రివేళల్లో మట్టి, ఇసుక అక్రమంగా తోలే వారు కూలీ పనికి పిలిచి హత్య చేశారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆరోపించారు. చాగలమర్రి లో శుక్రవారం వారు మాట్లాడుతూ మండలంలోని నగళ్లపాడుకు చెందిన పెద్దఓబులేసు మట్టి పనికి వెళ్లే వారన్నారు. అదే క్రమంలోని మట్టితోలకం వద్ద డ్రైవర్ల మధ్య ఘర్షణలు చోటు చేసుకోవడంతో యజమానుల సహకారంతో ఓబులేసును హత్య చేసి ట్రాక్టరు కింద పడినట్లు చిత్రీకరించారని ఆరోపించారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేస్, ఓబన్న, తిరుపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

విశాలాంధ్ర- రుద్రవరం : ఎన్నికల నియమాలను ఎవరైనా సరే అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ చంద్రబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్న కమ్మలూరుమెట్ట వద్ద త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సిబ్బందితో ఆయన వాహనాలు తనిఖీ చేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాలకు లోబడి ప్రతిఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఇందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. సీఐ వెంట ఏఎస్ఐ శోబన్ బాబు, సిబ్బంది ఉన్నారు.

ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి- జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర-నంద్యాల: సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. డిఆర్ఓ ఎ.పద్మజ, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఈవీఎంల నోడల్ అధికారి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏప్రిల్ 12వ తేదీ(శుక్రవారం) ఉదయం 9 గంటలకు ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటిదశ ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టి పూర్తి చేసామన్నారు. ఎన్నికల కమీషన్ సూచించిన సాఫ్ట్ వేర్ ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఈఓ లాగిన్ నుంచి ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ను పూర్తి చేయడం జరిగిందన్నారు. తొలుత నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటిర్యాండమైజేషన్ చేపట్టామని, అనంతరం జిల్లాలోని 6అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టి పూర్తి చేశామన్నారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ సంబంధిత రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. అనంతరం టెక్కే మార్కెట్ యార్డ్ లో ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌లో నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు, వివిప్యాట్స్ యంత్రాలను కేటాయించి సంబంధిత నియోజకవర్గాలకు తరలిస్తామన్నారు. తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎం, వివి ప్యాట్స్ యంత్రాలను చేరవేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో బిజెపి తరపున కశెట్టి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిదులు శివరామ్ రెడ్డి, వైవి రామిరెడ్డి, వైసీపీ తరపున అనిల్ అమృత రాజు, సాయిరాం రెడ్డి, సిపిఐ(ఎం) పార్టీ తరపున పూల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

బిల్లలాపురంలో ఎమ్మెల్యే శిల్పాకు బ్రహ్మరథం

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : మండల పరిధిలోని బిల్లలాపురంలో ఎమ్మెల్యేకు గ్రామస్తులు పెద్దఎత్తున విధివీధిన పూల వర్షంతో బ్రహ్మరథం పట్టారు. రాష్ట్రంలో పార్టీల కతీతంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే వైసీపీని మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నంద్యాల మండలంలోని అబండంతండా మరియు బిల్లాలాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల పరిపాలనలో ఏమీ అభివృద్ధి చేశారని ఆయన విమర్శించారు.సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం బిల్లులాపురంలో రూ.1.75 కోట్లతో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడి కేంద్రంతో పాటు గ్రామ వైద్యశాలలు నిర్మించడం జరిగిందన్నారు.నాయకులు సంకల వెంకట సుబ్బయ్య, శ్రీరాములు, రామకృష్ణారెడ్డి, జయ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శిల్పారవి చంద్ర రెడ్డికి ముందుగా పెద్ద ఎత్తున. గ్రామ ప్రజలు తరలివచ్చి స్వాగతం పలికారు.రూ.87 లక్షల వ్యయంతో నీటి సమస్య పరిష్కారం, మౌలిక సదుపాయాలు, అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు.మే13న జరిగే అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో పోచ. బ్రహ్మానందరెడ్డికి, నాకు" ఫ్యాన్ గుర్తుకు"ఓటు వేసి వీరి ప్రయత్నాలను అందరం కలిసి చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచు రమణమ్మ, ఎంపీటీసీ రామలక్ష్మమ్మ , గంటా మద్దిలేటి, భూమిత జయ మోహన్ రెడ్డి, చిన్న రామకృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి పుల్లారెడ్డి దేవేంద్రుడు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సొంత నిధులతో ఇండ్ల స్థలాలు ఇస్తా-బీసీ జనార్దన్ రెడ్డి

విశాలాంధ్ర-బనగానపల్లె: బనగానపల్లె పట్టణ ప్రజలకు రెండు సెంట్లు స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మిస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ తెలిపారు. పట్టణంలోని తన నివాసంలో పాత్రికేయుల సమావేశంలో బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నాలుగో తేదీ ఇళ్ల స్థలాల కోర్టు స్టే ఎత్తివేసినట్లు వైసీపీ నాయకుడు కాటసాని రామిరెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించారని తెలియపరుస్తూ గతంలో తాను ఇండ్లపట్టాల గురించి మాట్లాడిన సంఘటనలను టీవీ ద్వారా పాత్రికేయులకు తెలియపరిచారు. తాను ఇండ్లపట్టాలకు వ్యతిరేకం కాదని లోతట్టు ప్రాంతాలు తీసివేసి మంచి స్థలంలో ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అది కూడా ఒకటిన్నర సెంటు కాకుండా రెండు సెంట్లు ఇవ్వాలని పలుమార్లు మాట్లాడినట్టు తెలిపారు. ఎన్నికలకు దగ్గరికి వస్తున్న సందర్భంగా ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి చేసి ఆ ప్రదేశం సూటబుల్ లెటర్‌గా కాపీలు ఇచ్చినట్లు ఆరోపించారు. కోర్టు ఇచ్చిన కాపీలో 88 పేజీలో ప్రికాషన్ (నిబంధనలు) పాటిస్తూ ప్రజలకి ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చినట్లుతెలిపారు.ఈ ప్రదేశంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 2 సార్లు గండి పడినట్టు గుర్తు చేశారు. జిల్లా కలెక్టరుకు అనువైన ప్రదేశంలో ఇండ్ల పట్టాలు ఇవ్వాలని మెమరాండం ఇచ్చి నట్లు పేపర్‌కు వచ్చిన క్లిప్పింగ్ చూపించారు. అదేవిధంగా వైసీపీ నాయకులు ఇళ్ల స్థలాల విషయంలో లబ్దిదారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపించారు.టీడీపీ ప్రభుత్వంలో అన్ని మౌలిక సదుపాయాలతో ఇళ్లస్థలాలు ఇస్తామని, ఒకవేళ ప్రభుత్వం ఇవ్వలేక పోతె తాను సొంతంగా కొని ఇళ్ల స్థలాలు ఇస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీ ఎక్కడ నిర్మించిందో చెప్పాలన్నారు.సమావేశంలో జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ సీసయ్య, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీ, వార్డు మెంబర్ అత్తర్ కలం తదితరులు పాల్గొన్నారు.

బుగ్గన..జాగ్రత్త..తగిన మూల్యం చెల్లించుకుంటావ్..!

మైనారిటీ యువకులపై దాష్టీకం చేస్తావా

రంజాన్ రోజు ముస్లిం కుటుంబాలను బాధ పెట్టావ్

పోలీసుల వైఖరి సరికాదు - కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

విశాలాంధ్ర -డోన్: డోన్ పట్టణంలో పవిత్ర రంజాన్ పండుగ రోజు మైనారిటీ యువకులపై పోలీసులతో దాడి చేయించి వారి కుటుంబాల కన్నీటి కారణమైన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకునే రోజు త్వరలోనే ఉందని, ఆయనను వదిలి పెట్టే ప్రశక్తే లేదని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ రోజు కొందరు ముస్లిం యువకులు పట్టణంలో మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారని ఆయన అన్నారు. వారు అందరూ అభిమానంతో వచ్చి తనను కొద్ది సేపు మజ్జిగ ప్యాకెట్లను పంచమని కోరితే వెళ్లాలని తెలిపారు. అక్కడ కొద్ది సేపు ఉండి తాను వెళ్లిపోయిన తరువాత పోలీసులు, రెవెన్యూ అధికారులతో వచ్చి కలిసి మైనారిటీ యువకులపై దౌర్జన్యం చేశారని ఆరోపించారు. అక్కడ తన ఫోటోతో కూడిన ఫ్లెక్సీ ఉంటే దానిని తొలగించమని ఆదేశించారని దాన్ని తొలగించినా యువకులపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. మంచి నీరు, మజ్జిగ పంపిణీ రాజకీయ కార్యక్రమం కాదని తనపై అభిమానంతో రమ్మంటే వెళ్లాలని అంత మాత్రాన యువకులపై దాడి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ దాడి వెనుక బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హస్తం ఉందని ఆరోపంచారు. ఎన్నికల్లో తనను ఎదుర్కొనలేక పోలీసులతో భయభ్రాంతులకు గురి చేసేందుకు యువకులపై దాడి చేయించారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి కుయుక్తులకు తాను కాని తమ పార్టీ కార్యకర్తలు కాని భయపడబోరని ఆయన అన్నారు. పవిత్ర రంజాన్ రోజున తనను అభిమానించే యువకులపై దాడి చేయించి వారి కుటుంబ సభ్యుల కంట కన్నీటికి కారణమైన బుగ్గన తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నామని ఆయన తెలిపారు. మాజీ ఎంపిపి శేషఫణి గౌడు మాట్లాడుతూ పది మందికి మజ్జిగ పంపిణీ చేసి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి వెళ్లిపోయారని ఆ తరువాత యువకులు ఉత్సాహంగా ప్రార్థన కోసం వచ్చిన వారందరికీ మంచినీరు, మజ్జిగ అందజేశారని తెలిపారు.ఫోటో 57: మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ ఇది సమంజసం కాదని తాను అడ్డుపడినా తనను కూడా దూషించారని ఇష్టానుసారంగా మాట్లాడారని మండిపడ్డారు. పట్టణ మైనారిటీ కార్యదర్శి డిష్ రఫీ మాట్లాడుతూ రంజాన్ పండుగ రోజు తమ కుటుంబాల్లో కన్నీరు పెట్టుకునే పరిస్థితిని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారాన్ని అంత సులభంగా వదలబోమని హెచ్చరించారు. బుగ్గన ఓటమి కోసం ముస్లిం మైనారిటీలంతా ఏకమవుతామన్నారు. డోన్ ఖాజా, ప్యాపిలి ఖాజా లారీ బాషా, అర్షద్, అజీజ్, షేక్షా తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ లో 72 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనపర్చి ఉత్తీర్ణులయ్యారు. కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 29 మంది పరీక్ష రాయగా 21 మంది పాసై 72 శాతం ఉత్తీర్ణులు కాగా బైపిసి విద్యార్థిని డి షపియాబి 949 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచినట్టు ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు తెలిపారు. ప్రథమ సంవత్సరం నందు 36 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 23 మంది పాసై 64% ఉత్తీర్ణత సాధించారు. మోడల్‌స్కూల్‌లో సీనియర్ ఇంటర్ 32 మంది పరీక్షలు రాయగా 20 మంది పాసై 64% ఉత్తీర్ణత, ఫస్ట్ ఇయర్ -73 మంది పరీక్షలు 27 మంది 36% ఉత్తీర్ణత సాధించి, సెకండ్ ఇయర్ ఎంపీసీ విద్యార్థిని వర్షిని 788 మార్కులు సాధించి మోడల్ స్కూల్ నందు ప్రథమస్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి తెలిపారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు సెకండ్ ఇయర్ - ఆరుగురు పరీక్షలు రాయగా ఇద్దరు మాత్రమే పాస్ కాగా, ఫస్ట్ ఇయర్ - ముగ్గురు పరీక్షలు రాయగా ఒకరు మాత్రం పాస్ అయినట్లు ప్రిన్సిపల్ లక్ష్మీ సరోజ తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులు

విశాలాంధ్ర - నంద్యాల : నేడు ప్రకటించిన జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాలలో రావుస్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారని కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు, డైరెక్టర్ ఏ.మోనిచంద్ర తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ శ్రావణి 1000కి 983 , ఎం.సుకేశిని 980, బైపీసీలో అనూష 980,970 పైన 17 మంది, సీఈసీలో అఫీజూన్961, జి.పుష్పలత 953, ఎంఈసిలో జస్సికా 930 మార్కులు సాధించారని తెలిపారు. ఈసందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఇంటర్‌లో రాణిస్తూ జిల్లా ప్రజల మన్ననలను పొందుతుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్స్ సుంకయ్య, జగదీశ్వరరావు, సంగమేశ్వరయ్య, నారాయణస్వామి, అధ్యాపకు బృందం పాల్గొన్నారు.

నంద్యాల : పద్మావతినగర్‌లోని న్యూక్లియర్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ ఎస్. మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు సాధించిన ఫలితాలు తమకేంతో ఆనందం కలిగించాయన్నారు. కళాశాల డైరెక్టర్ ఎస్ వి వాసుదేవరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఆత్మకూరు కేజీబీవీ ప్రభంజనం

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు మండలంలోని కేజీబీవీ ఇంటర్మీడియట్ ఫలితాల్లో మొదటి సంవత్సరం ఫలితాలలో 94% ఉత్తీర్ణతతో జిల్లా రెండోస్థానంలో నిలిచింది. రెండో సంవత్సరం ఫలితాల్లో 78%తో జిల్లా ఐదో స్థానంలో నిలిచింది మొదటి సంవత్సరం విద్యార్థులు 16 మంది పరీక్షలు రాయగా 15 మంది పాస్ అయ్యారు 354/440 మార్కులతో శీలం సౌమ్య కాలేజ్ టాపర్గా నిలిచింది సెకండ్ ఇయర్ ఫలితాల్లో 23 మంది పరీక్ష రాయగా 18 మంది పాసయ్యారు కాలేజ్ టాపర్ ఎం స్వప్న 917/ 1000 మార్కులతో విజయం సాధించారు

ఇంటర్ ఫలితాల్లో బాలికల హవా

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ఈ ఏడాది మార్చిలో జరిగిన ఇంటర్ పరీక్షల్లో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ అంజనమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరంలో 23 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరు కాగా అందులో 16 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీ గ్రూపులో 782 మార్కులు సాధించి బి.కళ్యాణి అనే విద్యార్థిని కళాశాల టాపర్ గా నిలిచిందన్నారు. అలాగే మొదటి సంవత్సరంలో 24 మంది హాజరై 10 మంది ఉత్తీర్ణత సాధించగా ఎంపీసీ గ్రూపులో ఎం.మధులత 366 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

నేడే చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవం

విశాలాంధ్ర-బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో శనివారం (నేడు)చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి జి.కామేశ్వరమ్మ తెలిపారు. ఉత్సవాలకు భక్తులు భారీగా తరలి వస్తారని అంచనా వేషమన్నారు.తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు హాజరవుతారని భక్తుల కొరకు అన్ని సౌకర్యాలు కల్పించి నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆకాంక్షించారు.

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తా మని టీడీపీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ అన్నారు. శుక్రవారం స్థానిక స్వగృహంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆటో డ్రైవర్లతో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా ఆమె ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీ అధికారంలోకొస్తే మీరు ఎదుర్కొంటున్న చలానా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అందరిని రోడ్ల మీద పడవేశారని వైకాపా నాయకులు మాత్రం అందలమెక్కారన్నారు. మీ సమస్యల పరిష్కారానికి ఏ స్థాయి వరకు అయినా వెళ్తానన్నారు.రైతన్నల సమస్యల కోసం తాము పోరాటం చేశామ న్నారు. సీఎం జగన్ రెండేళ్ల క్రితం ఆళ్లగడ్డకు వచ్చినప్పుడు రూ.100 కోట్లు అళగడ్డ అభివృద్ధికి ఇస్తామని హామీ ఇచ్చారని, ఇంతవరకు నయాపైసా కూడా ఇవ్వ లేదన్నారు. మీకు మంచి ఎవరు చేస్తారో ఆలోచించి ఓటు వేయాలని ఆటో డ్రైవర్లకు సూచించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 13, ఏప్రిల్ 2024

విజ్ఞులైన మేధావులు మద్దతు ఇవ్వండి-పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: విజ్ఞులైన మేధావులు ఇండియా కూటమి బలపరుస్తున్న తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పత్తికొండ నియోజకవర్గం సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి. రామ చంద్రయ్య న్యాయవాదులకు విజ్ఞప్తిచేశారు. శుక్రవారం బా ర్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమ స్యలపై నిరంతరం ఉద్యమాలు చేసే వారిని శాసనసభకు పంపాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వెనుకబడ్డ పత్తికొండ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుపై తమ అమూల్య మైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాల న్నారు.కార్యక్రమంలో సీపీఐ మండలకార్యదర్శి రాజా సాహె బ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి స భ్యులు సురేంద్ర కుమార్,కృష్ణయ్య, బార్అసోసియేషన్ అధ్య క్షులు బి.రంగస్వామి, సీనియర్, జూనియర్ న్యాయ వాదు లు ఈరన్న, చంద్రశేఖర్ నాయుడు, నరసింహాచారి, దామో దరచారి, బాలభాష, రాజశేఖర్నాయుడులు పాల్గొన్నారు.

ఈవీఎంల మొదటి రాండమైజేషన్‌ను పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : సాధారణ ఎన్నికలు 2024 కార్యక్రమంలో భాగంగా ఈవీఎంల మొదటి రాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లాఎన్నికల అధికారి, జిల్లాకలెక్టర్ డాక్టర్ జి. సృజన పర్యవేక్షించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్స్ లో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఈవీఎంల అలాట్మెంట్‌ల కొరకు జరుగుతున్న ఈవీఎంల మొదటి రాండ మైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో జిల్లాఎన్నికల అధికారి పర్యవేక్షిం చారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా మే 13న జిల్లాలో పోలింగ్ జరగనున్నందున, జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజక వర్గాలకు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల నిర్వ హణ కొరకు ఈవీఎంలను కేటాయించుట కొరకు భారత ఎన్నికల సంఘం/రాష్ట్ర ఎన్నికల సంఘం వారి ఆదేశాను సారం, వారి సూచనల ప్రకారం ఈవీఎంల మొదటి రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించి ఆయా నియోజక వర్గాలకు సంబంధించిన ఈవీఎం లను పోలీస్ బందోబస్తు మధ్య తరలించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల కొరకు 3354 బ్యాలెట్ యూనిట్ లు ,2740 కంట్రోల్ యూనిట్‌లు, 3300 వీవీ పీటీలనులను వినియోగించ నున్నామన్నారు. నియోజక వర్గాల వారీగా 137-కర్నూలు 310 బ్యాలెట్ యూనిట్లు, 310 కంట్రోల్ యూనిట్‌లు,335 వీవీపీఏటీలు,138పాణ్యం -428 బ్యాలెట్ యూనిట్లు, 428 కంట్రోల్ యూనిట్లు, 465 వీవీపీఏటీలు, 142-పత్తికొండ-306 బ్యాలెట్ యూ నిట్లు, 306 కంట్రోల్ యూనిట్లు, 332 వీవీపీఏటీలు, 143 - కోడుమూరు-330 బ్యాలెట్ యూనిట్లు, 330 కంట్రోల్ యూనిట్లు , 358 వీవీపీఏటీలు,144 - ఎమ్మిగనూరు-327 బ్యాలెట్ యూనిట్లు, 327 కంట్రోల్ యూనిట్లు, 355 వీవీపీఏటీలు,145 -మంత్రాలయం-284 బ్యాలెట్ యూని ట్లు, 284 కంట్రోల్ యూనిట్లు, 208 వీవీపీఏటీలు,146 - ఆదోని-307 బ్యాలెట్ యూనిట్లు, 307 కంట్రోల్ యూని ట్లు, 333 వీవీపీఏటీలు,147- ఆలూరు-353 బ్యాలెట్ యూనిట్లు,353 కంట్రోల్ యూనిట్లు, 382 వీవీపీఏటీలు వినియోగించనున్నామన్నారు.కర్నూలు పార్లమెంట్ నియో జకవర్గానికి 3355 బ్యాలెట్ యూనిట్లు, 2741 కంట్రోల్ యూనిట్లు, 3292 వీవీపీఏటీలను వినియోగించనున్నామ న్నారు. అలాగే రిజర్వుగా 80 బ్యాలెట్ యూనిట్‌లు, 80 కంట్రోల్ యూనిట్‌లు, 80 వీవీపీఏటీలను ఉంచడం జరి గిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, 8 నియోజకవర్గాలకు సంబంధించిన ఆర్వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

టీడీపీ నేత బొజ్జమ్మకు గన్‌మెన్‌లు తొలగింపు

విశాలాంధ్రబ్యూరో-కర్నూలు: టీడీపీ మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడుకు ప్రభుత్వం గన్‌మెన్‌లను తొలగించారు.దేవనకొండకు చెందిన కప్పట్రాళ్ళ వెంకటప్పనాయుడు కుమార్తె బొజ్జమ్మ ఆమె గతంలో ఆస్పరి జడ్పీటీసీగా పనిచేయగా ఆమెభర్త దేవనకొండ ఎంపీపీగా పనిచేశారు. ఫ్యాక్షన్‌కు పెట్టింది పేరైన కప్పట్రాళ్ళ వెంకటప్పనాయుడును 2005లో ప్రత్యర్థులు బాంబులు వేసి చంపారు. ఈదాడిలో పోలీసులు, ఉద్యోగులతో సహా 11మంది హత్యకు గురైనారు. నిందితులకు 21 మందికి కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష కూడా వేసింది. టీడీపీలో ఉన్న బొజ్జమ్మ, ఆమె భర్త రామచంద్ర నాయుడులు వైసీపీలో చేరారు. బొజ్జమ్మకు ఆలూరు సీటు ఇస్తారని కూడా పుకార్లు వచ్చాయి. వైసీపీలో చేరిన బొజ్జమ్మలకు ప్రభుత్వం గన్‌మెన్‌లను కేటాయించింది. ఆలూరు సీటు వైసీపీ చిప్పగిరి జడ్పీటీసీ విరూపాక్షికి కేటాయి ంచడంతో బొజ్జమ్మ మనస్తాపంలో ఇటీవల వైసీపీని వీడి చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు.దీంతో ప్రభుత్వం బొజ్జమ్మకు కేటాయించిన గన్‌మెన్‌లను తొలగించారు. ఎన్నికల సమయంలో బొజ్జమ్మ దంపతుల గన్‌మెన్‌లను తొలగించడం అన్యాయ మని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. టీడీపీ నేతలను ఇబ్బంది పెట్టడం కోసమే ఇటువంటి చర్యలకు ప్రభుత్వ పాల్పడు తున్నారని పోలీసులు ప్రభుత్వంకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

ఇంటర్ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : ఇంటర్ ద్వితీయ సంస్థల ఫలితాలలో ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో కర్నూలు నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు మంచి ఫలితాలను కైవసం చేసుకొని ప్రభంజనం సృష్టించారని కర్నూలు నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం కొనియాడింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని అభినందిచారు. సీనియర్ ఎంపీసి నందు చరిత 990, మార్కులు, జి. యశస్విని 989, అఖున్ నైరా 989, జి. సమీర 989, ఎ. సాయి నేహా 988 మార్కులతో పాటు985 మార్కుల పైన 14 విద్యార్థులు, 980 మార్కుల పైన 43 మంది,950 మార్కుల పైన 363, 900 మార్కుల పైన 978 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. సీనియర్ బైపిసి నందు జె. మృదుల 985,ఎ. కుంధన సాయి 985, ఎమ్. అఫిఫా తాయాబా 983, డి. లాశ్య నందిని982, షెక్. అసియా 982, పి. శ్వేత రెడ్డి 982 మార్కులతో పాటు 985మార్కుల పైన ఇద్దరు విద్యార్థులు, 980 మార్కుల పైన 8 మంది విద్యార్థులు, 950 మార్కుల పైన 99 మంది విద్యార్థులు, 900 మార్కుల పైన 262 మంది విద్యార్థులు, సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీ నందు షేక్ జోహా 466మార్కులు, ప్రహన 466,ఇంకా 466 మార్కులు పైన ఇద్దరు విద్యార్థులు, 465 మార్కుల పైన 16 మంది విద్యార్థులు, 463 మార్కుల పైన 57మందివిద్యార్థులు, 460 మార్కుల పైన 146 మంది విద్యార్థులు, 450 మార్కుల పైన 431 మంది విద్యార్థులు, 400 మార్కుల పైన 1466 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఎంపీసీ నందు ఆర్. మహమ్మద్ సైఫ్ 435, పి. మహమ్మద్ నజీర్ 435, వి. దీపిక 435,డి. అఖిల 435 ..... మరి ఎన్నో 435 మార్కుల పైన నలుగురు విద్యార్థులు, 430 మార్కులపైన 40 మంది విద్యార్థులు, 420 మార్కుల పైన 125 మంది విద్యార్థులు, 400 మార్కుల పైన 239 మంది విద్యార్థులు సాధించారు. విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరిని నారాయణ యజమాన్యం అభినందించింది.ఈ కార్యక్రమంలో కళాశాల డి.జి.ఎమ్. టి.గోవర్ధన్ రెడ్డి, డీన్లు ఆంజనేయ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నరసింహ రావు, ప్రిన్సాల్ వేణు గోపాల్ రెడ్డి, జయరామి రెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయ మోహన్, పి.సుజాత, సాంబశివా రెడ్డి, సూర్యకుమారి, కైరునీసాబీ అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డెంగ్యూ కేసు నమోదు

విశాలాంధ్ర-తుగ్గలి: మండల పరిధి లోని మామిళ్లకుంటలో డెంగ్యూ కే సు నమోదైనట్లు మండల మెడికల్ ఆఫీసర్ డా.ప్రవీణ్ కుమార్ శుక్ర వారం తెలియజేశారు.పది రోజుల వ్యవధిలో మామిళ్ళకుంటలో రెండో డెంగ్యూ కేసు నమోదు కావడంతో జిల్లా మలేరియా అధికారి అనుపరాజు తుగ్గలి ప్రాథమిక వైద్యశాలను సందర్శించి,మామిళ్ళకుంటలో కేసు నమోదైన ఇంటిని పరిశీలించారు.పాజిటివ్ కేసు నమోదైన ఇంటి పరిసర ప్రాంతాలలో యాంటీ లార్వా మందును పిచికారి చేయించారు. అలాగే గ్రామంలో నీరు నిల్వలున్న ప్రదేశంలో వైద్యాధికారులు లార్వాను గుర్తించడంతో నీటిచుట్టూ, ఇంటి పరిసర ప్రాంతాల్లో యాంటీ లార్వా మందును అధికారులు పిచికారీ చేయించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటరామయ్య, ఏఎన్ఎం మహా లక్ష్మి, మామిళ్ళకుంట ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో .. 68 ..76 శాతం నమోదు

విశాలాంధ్ర ఎడ్యుకేషన్ -కర్నూలు : జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదలైనట్టు ఆర్ఐఓ గురువయ్యశెట్టి ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.మొదటి సంవత్సరం జనరల్ స్టూడెంట్స్ 4,61,273 గానూ 3,10,875 మంది ఉత్తీర్ణత సాధించగా, 67 శాతం వచ్చినట్లు తెలిపారు. ద్వి తీయ సంవత్సరం 3,93,757 గానూ 3,06,528 ఉత్తీర్ణత సాధించి, 78 శాతం నమోదు అయినట్లు ఆయన వెల్లడించారు. ఒకేషనల్ మొదటి సంవ త్సరం 38,483 గానూ 23,181 ఉత్తీర్ణతతో 60 శాతం నమోదు చేసినట్లు తెలిపారు. రెండవ సంవత్సరం 32,339 గానూ 23,000, పాస్ అయ్యారని 71 శాతం వచ్చినట్లు ఆర్ఐఓ తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొదటి సంవత్సరం 68 శాతం ,రెండవ సంవత్సరం 76 శాతం వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

ఇంటర్ ఫలితాల్లో కెవిఆర్ ప్రభంజనం

విశాలాంధ్ర - కోడుమూరు: ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సంవత్సరం ఫలితాలలో కోడుమూరు కెవిఆర్ కళాశాల విద్యార్థిని-విద్యార్థులు తమదైన ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఎంపీసీలో పర్వీన్ 915 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, బైపీసీలో 865 మార్కులు సాధించి బి.మధు కళా శాలలో ప్రథమస్థానంలో నిలిచారు.సీఈసీలో అఫ్రీన్ 924మార్కులు సాధిం చారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో రవితేజ 470కి 454 బైపిసీలో ఎ.ప్రియాంక 424 మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. ప్రిన్సి పాల్ శేఖర్, కరస్పాండెంట్ రవిబాబు,డైరెక్టర్ మస్తాన్‌లు అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-తుగ్గలి: రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో తుగ్గలి అనసూయ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు, కస్తూరిబా కళాశాలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు.శుక్రవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో అనసూయ కళాశాలకు సంబంధించి మొదటి సంవత్సరం- 63 శాతం, సీనియర్ ఇంటర్-76 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ అన్వర్ భాష తెలిపారు.ప్రతిభ చాటిన విద్యార్థులను అనసూయ కళాశాల కరస్పాం డెంట్ గుర్రాల వెంకటరెడ్డి,డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ తిప్పయ్య, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్ అన్వర్‌భాష, బోధన సిబ్బంది విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా కస్తూరిబా కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 63శాతం, ద్వితీయ సంవత్సరంలో 73 శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధించాలని కేజీబీవీ ఎస్ఓ షాహిన్ తెలిపారు.

హొళగుంద జూనియర్ కళాశాలకు రెండో ర్యాంకు



విశాలాంధ్ర-హొళగుంద : హొళగుంద ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 62 శాతం మంది విద్యార్థులు ఈనులయ్యారని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే ప్రవీణ శుక్రవారం తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 167 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 70మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యార న్నారు. బైపీసీలో ఎం.అమీనాఫర్హాత్ 952మార్కులతో సాధించి జిల్లాలో రెండో స్థానంలో నిలిచారన్నారు. మొదటి సంవత్సరం లో మేఘన 500లకు 479కాలేజీలో మొదటి స్థానంలో నిలిచింది. పి.మాబు సుభాని 901, హెచ్. అశోక్ 901, రంగస్వామి 880ల మార్కులు సాధించి సత్తాచాటారన్నారు. జి బ్రాహ్మణి 456, పి జయలక్ష్మి 431, హడ్లీకి వెన్నెల 426, శశికళ 382, మున్నా ఆసిఫ్ అంజుమ్ 321లు సాధిం,చినట్లు తెలిపారు.

నేడు కళ్యాణ రథోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తుగ్గలి: మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీకాళికామాత సమేత శ్రీ వీరభద్ర స్వామీల కళ్యాణ రథోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. 13వ తేదీ శనివారం తెల్లవారుజామున 4:05 నిమిషాలకు కాళికామాత సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం సాయంకాలం 5 గంటలకు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీకాళికామాత వీరభద్ర స్వామిల రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. 14న ఆదివారం వాసంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు.

భక్తులు స్వామివారి కల్యాణ రథోత్సవ వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని గ్రామ పెద్దలు తెలియజేశారు.

అభివృద్ధిని కొనసాగిద్దాం-ఎంపీపీ అమరేష్

విశాలాంధ్ర-కౌతాళం : రాష్ట్రంలో వైసీపీ చేపడు తున్న అభివృద్ధిని కొనసాగేందుకుగాను ప్రతి ఒక్క రూ సహకరించాలని మండల అధ్యక్షులు అమరేష్ కోరారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన కౌతాళంలో ప్రచారాన్ని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కుటుంబ సభ్యులు భార్యజయమ్మ, కూతురు ప్రి యాంక తదితరులతో ప్రారంభించారు. గ్రామంలో తెలిసిన శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మకర్త మున్నా భాష ఆధ్వర్యంలో స్వామివారి ఆశీస్సులు పొం దారు. అనంతరం హనుమాన్ నగర్, పింజారిగిరి, కింద గేరి, మాసాల గేరి ఇంటింటికి వెళ్లి త్వరలో జరిగే ఎన్నికలలో వైయస్సార్సీపి పార్టీకి మద్దతు పలకాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ప్రహల్లాద చారి, ఉపాధ్యక్షులు బుజ్జి స్వామి, గ్రామ సర్పంచ్ పాల్ దినాకర్, ఆప్షన్ నెంబర్ మహబూబ్ సాబ్, మాజీ ఉపాధ్యక్షులు చౌదరి బసవ, మాజీ సర్పంచు అవతారం, నాయకులు దాట్ల సుబ్బ రాజు,మరేగౌడ్, క్యాంప్ అనిల్ కుమార్ ,రామన్న గౌడ్, వడ్డే రాముడు,తిక్కయ్య భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజన సేవల శాశ్వత లోక్ అదాలత్‌లో కేసు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూలు జిల్లాకు చెందిన జి.రంగయ్య (వాది),స్టార్ హెల్త్ ఇన్సురన్సు (ప్రతివాది) నుండి హాస్పిటలైజేషన్ బెనిఫిట్ పాలసీని 2021లో తీసుకున్నారు, వాది యొక్కకుటుంబసభ్యులు కూడా ఈపాలసీ పరిధి లోకి వస్తారు. పాలసీ తీసుకున్నప్పటి నుండి క్రమం తప్పకుండా పాలసీని పునరుద్ధరిస్తున్నా రు. ప్రాథమిక ఫ్లోటర్ మొత్తం రూ.7,50,000. వాది యొక్క కుమారుడు తీవ్రమైన అనారోగ్యం కారణంగా 27 మే 2023న హైదరాబాద్‌లోని ఏఐజి హాస్పిటల్‌లో విరోచనాలు, జ్వరంతో కూడిన ఫిర్యాదుతో చేరాడు. వాది చికిత్స ఛార్జీల కోసం ఏఐజి ఆసుపత్రికి రూ.1,10,044, ఏజి హాస్పిటల్ ఫార్మసీలో రూ.3000 చెల్లించారు.వాది వైద్యఖర్చుల రీయింబర్స్‌మెంట్ కోసం అన్ని సం బంధిత పత్రాలతో పాటు క్లెయిమ్ ఫారమ్‌ను ప్రతివాదులకు సమర్పించారు. క్లెయిమ్ మొత్తం చెల్లింపు కోసం వాది ప్రతివాదిని ఎన్నిసార్లు సంప్రదించిన ప్రతివాదులు స్పందించలేదు. రూ.1,10,0440, రూ.3,000, రూ. 1,13, 044 వడ్డీతో ఏ 24% సంవత్సరానికి ఆసుపత్రిలో చేరిన తేదీ నుండి వాదికి చెల్లించే తేదీ వరకు మరియు రూ. 50,000 మానసిక వేదన కోసం మం జూరు చేయించమని వాదిశాశ్వత లోక్ అదాలత్ ను ఆశ్రయించడం జరిగింది. శాశ్వత లోక్ అదా లత్ వాదియొక్క అభ్యర్థనను స్వీకరించి ప్రతి వా దులకి నోటీసులు ఇచ్చి ఇరు పార్టీలకు ఆమోధ యోగ్యమైనటువంటి పరిష్కారాన్ని సూచించారు. వాదికి రూ.90,000 మొత్తాన్ని చెల్లించడానికి ప్రతివాదులు అంగీకరించారు.పార్టీల మధ్య రాజీ కి అనుగుణంగా, ప్రతివాదులు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ.90,000 మొత్తాన్ని శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు ఎం. వెంకట హరినాథ్ , సభ్యులు టి.శివ శంకర్‌రెడ్డి,డి.రాజుబాబు ఆధ్వర్యంలో మరియు పి.శివసుదర్శన్, ఎన్. వెంకట్ రావు అడ్వొకేట్లు వారి సమక్షం లో వాదికి అందించారు. ఆ విధంగా కేసు సత్వ రంగా మరియు సామరస్యపూర్వకంగా పరిష్కరించబడినది. కర్నూలు ప్రజలు ప్రజా వినియోగ సేవలకు సంబంధించి ఏవైనా కేసులు ఉంటే శాశ్వత లోక్ అదాలత్ ను సంప్రదించి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా సత్వరంగా పరిష్కరించుకోగలరు. శాశ్వత లోక్ అదాలత్ లో రాజి ద్వారా కాని లేదా తీర్పు ద్వారా కాని కేసు పరిష్కారం జరిగితే, అటువంటి తీర్పుపై అప్పీలు లేదు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా టాపర్లుగా నారాయణ విద్యార్థులు

విశాలాంధ్ర-ఆదోని : శుక్రవారం విడుదలైన ఇం టర్ ఫలితాల్లో నారాయణ విద్యార్థులు జిల్లా టాప ర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా నారాయణ కళా శాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంఎంపీసీలో సాయి ఉజ్వల 470కి 464, జయశ్రీ 464, అఫ్రీన్ జహాన్ 462, బైపీసీలో మొ హమ్మద్ సైఫ్ 435, అమీనా 432, ఫజల్ 431, ఆస్మా పర్వీన్ 430 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో సాయి అక్షయ 1000 కి 979, తనుశ్రీ 970, బైపీసీలో కుందన సాయి 985, మార్కులు సాధించి ఆదోని టాపర్లు గా నిలిచారని తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 460కి పైగా ఆరుగురు, 450 పైగా 13 మంది విద్యార్థులు, బైపీసీలో 430కి పైగా నలు గురు, 420కి పైగా మార్కులు ఏడుగురు విద్యార్థు లుసాధించి నారాయణ విద్యాసంస్థల పేరును తీసు కొచ్చారని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల పట్ల మా వి ద్యాసంస్థలతో పాటు తల్లిదండ్రు లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం తోనే ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. స్వీట్లు బొకేలందించ్చి సంతోషాన్ని పంచుకున్నారు. సంబరాలు జరుపుకున్నారు.

కర్నూలు అభివృద్ధి కోసం తనకు మద్దతివ్వాలి- టి.జి.భరత్

విశాలాంధ్ర బ్యూరో- కర్నూలు: కర్నూలు నగరంలో ఉన్న ఆలయాల భజన బృందాల సభ్యులందరూ రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ కోరారు. నగరంలోని మౌర్య ఇన్‌లోని టి.జి భరత్ కార్యాలయానికి వచ్చిన కర్నూలు సిటీలోని దేవాలయాల భజన బృందాల సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. టి.జి భరత్ మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు తాము రాజకీయాల్లో ఉన్నట్లు చెప్పారు. తన తండ్రి టి.జి వెంకటేష్ కర్నూలు ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. కర్నూలు అభివృద్ధిలో టి.జి వెంకటేష్ పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆయన మాదిరిగానే ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు మద్దతివ్వాలని టి.జి భరత్ వారిని కోరారు. అనంతరం భజన బృందాల సభ్యులంతా టి.జి భరత్‌కు మద్దతిస్తామని చెప్పారు. టి.జి భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, ఆలయాల భజన బృందం సభ్యులు బసవరాజు, నాగార్జున, రామలింగయ్య, అడ్వకేట్ నాగార్జున, వెంకటేశ్వర్లు, గిడ్డయ్య, భాస్కర్, పెంచలయ్య, కస్తూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని శ్రీ చైతన్య కళాశాలల ఏజీఎం మురళీకృష్ణ తెలిపారు. సీనియర్ విభాగం నందు ఎంపీసీలో రుసుమ్ సు మన్ 1000కి 990, బైపీసీలో విద్యార్థిని కె.నస్రీన్ తబసుమ్ 988,జూనియర్ విభాగంలో ఎంపీసీ టి. షణ్ముఖ హాసిని 465, కె.డి. దరహాస్ 465, జి. ప్రసాద్ 465, జూనియర్ బైపీసీ విభాగం యం. ఇంతియాజ్ 434, జి. హిమవర్శిని 434 మార్కు లతో జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించడం జరిగిందని ఏజీఎం చెప్పారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ అభినందన సభలో కళాశాల డీన్స్ బాలాజీ, సరళ, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.ఈ ఫలితాలు కేవలం కర్నూలు శ్రీ చైతన్య నుండి మాత్రమే సాధించటం జరిగిందని అభినందన సభలో ఏజీఎం మురళీకృష్ణ తెలిపారు.సీనియర్ ఎంపీసీ విభాగంలో 990 పైగా ఒకరు, 989 పైగా ఇద్దరు,985 పైగా 9మంది,980 ఆ పైన మార్కులు 27మంది,950 ఆ పైన 270మంది 900 ఆపైన 781మంది, సీనియర్ బైపిసి విభాగంలో 988 ఆపైన ఒకరు,985 ఆ పైన ఇద్దరు, 980 ఆ పైన 6గురు, 950 ఆపైన 91మంది,900 ఆపైన 232 మంది, జూని యర్ యం.పి.సి. విభాగంలో 465 ఆ పైన 3ముగ్గురు,464 ఆ పైన 11మంది,461 ఆ పైన 61మంది,జూనియర్ బైపిసి విభాగంలో 434 ఆ పైన ఇద్దరు,433 ఆపైన 5గురు, 430 ఆ పైన 20 మంది, 400 ఆ పైన మార్కులు 184 మంది విద్యార్థులు సాధించారన్నారు.

చిప్పగిరిలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-చిప్పగిరి: మండల కేంద్ర మైన చిప్పగిరిలో వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని చలివేంద్రమును ఏర్పా టు చేయడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్ తెలిపారు. శుక్రవారం చిప్పగిరిలోని బస్టాండ్ దగ్గర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి వివిధ పనులపై మండల కేంద్రానికి వచ్చే వారిని దృష్టిలో ఉంచుకొని వారి దాహార్తిని తీర్చేం దుకే ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన ఎస్పీ

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : ఓర్వకల్లు మండలంలోని అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్ర మైన పాలకొలను, సమస్యాత్మ క పోలింగ్ కేంద్రమైన నన్నూ రులను సందర్శించి జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్ర త చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు.కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు రూరల్ సీఐ కిరణ్ కుమార్‌రెడ్డి, ఓర్వకల్లు ఎస్సై రాజా రెడ్డి, ఎలక్టోరల్ ఆఫీసర్ మురళీ, రెవిన్యూ అధికారులు, పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థుల

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : ఇంటర్ ఫలితాల్లో ఉదయ్ కిరణ్ 987 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. మధు 929, శ్రీ నిత్య బైపీసీలో 911, ప్రథమ సంవత్సర ఫలితాల్లోనూ యు.అలేఖ్య 470కి 459 సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. సృజన జూనియర్ కాలేజీ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 88 శాతం, జూనియర్ ఇంటర్ ఫలితాలలో 80 శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు రాణించారు. ఒకేషనల్ జూనియర్ ఇంటర్ నుండి 81 శాతం ఉత్తీర్ణతతో, సీనియర్ ఇంటర్ ఫలితాలలో 83 ఉత్తీర్ణత సాధించారు.

సెబ్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కో డుమూరు సెబ్ కార్యాలయా న్ని రాయలసీమజోన్ అనం తపురం డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్ ఆకస్మిక తని ఖీ చేశారు. శుక్రవారం స్థానిక సెబ్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విజయ శేఖర్ మాట్లాడుతూ వివిధ కేసులలో సీజ్ చేసిన ఇతర రాష్ట్రాల మద్యం, రాష్ట్ర మద్యం, నాటుసారా,బెల్లం,వాహనాలు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన డిస్పోస్ చేయాలని సీఐ రామాంజనేయులును ఆదేశించారు. వివిధ కేసులలో పట్టుబడ్డ పాత నేరస్తులను బైండోవర్ చేయాలని,వారు పదేపదే నేరాలు చేస్తే సంబంధిత తహసీల్దార్ వారి దగ్గర జరిమానాలు విధింప చేయా లని సూచించారు.ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇతర రాష్ట్రాల మద్యం ఎక్కువ మొత్తములో సీజ్ చేశారని సీఐ రామాంజనేయులు, సిబ్బందిని అభినందించారు.తెలంగాణ రాష్ట్రం నుంచి తుంగభద్ర నది లో నీరులేకపోవడంతో నడిచి వచ్చేవారిపై,వల్నరల్ రూట్స్ మీద దృష్టి సారించి ఇతర రాష్ట్రాల మద్యము మన రాష్ట్రము లోకి రాకుండా నివా రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సత్తాచాటిన ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థినీలు



విశాలాంధ్ర-గోనెగండ్ల: ఇంటర్మీడియట్ మార్చి 2024 ఫలితాలలో స్థానిక ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల నందు ఉన్న విద్యార్థి నీలు విజయ ఢంకా మోగించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో 90% ఉత్తీర్ణతతో, జూనియర్ ఇంటర్ ఫలితాలలో 93% శాతం ఉత్తీ ర్ణతతో విద్యార్థీనీలు విజయ పరంపర కొనసాగించారు. ఫలితాల్లో బి.శ్రావణి 953/1000మార్కులు, ఎ.వైశ్యాలి 462/500 ఎం.సంధ్య 455/500 మార్కులు సాధించారు. ఈ విషయాన్ని ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ షాహీనా పర్వీన్ మాట్లా డుతూ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థీనీలను అభినందించారు. విద్యా ర్థులు, విద్యార్థీనీలు ,అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి శు భాకాంక్షలు ఆమె తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 13, ఏప్రిల్ 2024

హరిజనవాడ, పీవీనగర్ అభివృద్ధి శిల్పా కుటుంబ హయాంలోనే

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు హరిజనవాడ, పివినగర్‌లోవార్డు వైసీపీ నాయకులు మాజీ కౌన్సిలర్లు మునయ్య, కన్నమ్మ, ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సి ఇషాక్ బాషా, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే శిల్పా, ఎమ్మెల్సి ఇషాక్‌బాషాకు స్వాగతం పలికారు. వైసీపీ ప్రభుత్వం అందించిన సం క్షేమ పథకాలతో మాకుటుంబాలు ఎంతో సంతోషంగా ఉన్నాయంటూ మరోసారి మీరే ఎమ్మెల్యేగా గెలుస్తారని వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా వార్డు ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో హరిజనవాడ, పివి నగర్‌ను రూ.3.20 కోట్లతో అభివృద్ధి చేసామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఇంతవరకు మేనిఫెస్టోలో పొందుపరిచిన ఏ ఒక్క పథకం కూడా అమలు చేయలేదని, ప్రజలకు అందించలేదన్నారు. నంద్యాలలో సంక్షేమ అభివృద్ధి ఇంత గొప్పగా జరిగిందంటే అది ఒక వైఎస్ఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏ తెలుగుదేశం నాయకుడైన ప్రజల వద్దకు వచ్చారా అని, ప్రజలు కరోనా కష్టాలలో ఉన్నప్పుడు సహాయ సహకారాలు అందించారా అని ప్రశ్నించారు. నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోచ బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తున్నారని వారిని మీ అందరి ఆశీస్సులతో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చుమ్మ నాగన్న, జేసిఎస్ కన్వీనర్ దాల్ మిల్ అమీర్, నంద్యాల పట్టణ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జాకీర్ హుస్సేన్, వార్డు వైసీపీ నాయకులు ఎర్రన్న,తిమ్మరాజు, బాబు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తాటిపాడులో జయహో బీసీ -మాండ్ర శివానందరెడ్డి

విశాలాంధ్ర-జూపాడు బంగ్లా: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని తాటిపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి దేవమ్మ నాయకులు వీరారెడ్డి, గోరసాహెబ్, రంగారెడ్డి, కృష్ణారెడ్డి, బాబు రెడ్డి, ఆధ్వర్యంలో మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ అధ్యక్షతన జయహోబిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి,మాండ్ర లింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బి.సీలకు ఎటువంటి ప్రాధాన్యతా ఇవ్వకుండా, బిసిలకు అందించే సంక్షేమ పథకాలు, ఆదరణ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని వారన్నారు . ఈ వైసిపి ప్రభుత్వంలో దాదావు 74 మంది బిసిలు హత్య చేయించిన ఘనత వైసీపీలో ప్రభుత్వానికే దక్కిందని వారు పేర్కొన్నారు. హత్య చేయించిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో అనేక రకాల హామీలు ఇచ్చి వాటిలో ఏ ఒక్కటి పూర్తి చేయలేని దుర్మార్గపు పాలన ఈ వైసిపి ప్రభుత్వానిది అని వారు తెలిపారు. చెత్తపై కూడా పన్ను విధించిన ఘనత ఈ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని వారన్నారు. నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అబద్ధపు మాయ మాటలతో జగన్మోహన్ రెడ్డి ప్రజలను నమ్మించారని వారు అన్నారు . వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తానని చెప్పి విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేశారని వారు తెలిపారు . నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి క్రింద ప్రతి ఒక్కరికి మూడు వేల రూపాయలు ఇస్తానని చెప్పి వారిని నట్టేట ముంచారని వారు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో బిసిలకు అనేకరకాల సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పడిన నాయకులు నారా చంద్రబాబు నాయుడు అని వారన్నారు. రాష్ట్రంలో బిసిలకు రాజ్యాధికారం అందించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని వారు తెలిపారు. త్వరలో జరగా రాబోయే ఎన్నికలలో టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగిందని వారు ప్రజలకు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా , గిత్త జయ సూర్యను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. తెలుగు యువత మండల అధ్యక్షులు మండడి దొరబాబు రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి గిరీశ్వర్ రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రమణారెడ్డి, ,పిక్కిలి శ్రీనివాసులు, బాబు, కాంతు, జంగాల పెద్దన్న, రఘు యాదవ్, వేణుగోపాల్ రెడ్డి మద్దూరు సుధాకర్ , సుబ్బన్న ఉస్మాన్ భాష, టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర-వెలుగోడు: విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించాలని కెనరాబ్యాంక్ మేనేజర్ సూర్యదేవర నాయక్ తెలిపారు. వెలుగోడు కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో జడ్పీ హై స్కూల్ కు శుక్రవారం సీఎస్ ఆర్ స్పోర్ట్స్‌స్కీం క్రింద రూ. 28, 750.00 విలువ చేసే స్పోర్ట్స్ కిట్ అందజేయడం జరిగినది. క్రికెట్ కిట్, హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, చెస్, క్యారమ్స్ ,రింగ్స్, స్కిప్పింగ్ రోప్స్ మొదలగు వాటిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ మాట్లాడుతూ ఆట పాటలు కలిగి ఉన్నట్లైతే శారీరక దృఢత్వం తో పాటు, మానసికంగాను ఉత్తేజంగా వుంటారని అన్నారు. ప్రతి స్టూడెంట్ తమ జీవితంలో ఒక ఆశయం ను కలిగి సాధన దిశగా శ్రమించాలి. ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలలో అధ్యాపకులు చెప్పిన విషయాలు శ్రద్ధగా విని పాటించినట్లైతే తమ లక్ష్యాన్ని చేరుకోవచ్చు అన్నారు . గొప్ప గొప్ప నాయకుల జీవిత చరిత్రలు చదివినట్లైతే అవగాహన పొందవచ్చన్నారు. మన చుట్టూ వున్న గురువుల్ని చూసి కూడా మోటివేషన్ పొందవచ్చని తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించడానికి బ్యాంకులు విద్య ఋణం విరివిగా మంజూరు చేస్తాయని తెలపటం జరిగినది. అంతేకాకుండా కెనరా బ్యాంక్ స్కీమ్స్ గూర్చి అవగాహనా కల్పించటం జరిగినది.తమ పాఠశాలను ఎంచుకొని క్రీడా సామాగ్రి అందజేసినందుకు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తో పాటుగా, పాఠశాల ఉపాధ్యాయులు రవిశంకర్ మరియు ఇతర ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు కెనరా బ్యాంక్ కి కృతజ్ఞతలు తెలిపారు.

బాబు కు మరోసారి బుద్ధి చెప్పండి- బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

విశాలాంధ్ర-నందికొట్కూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైయస్ జగన్మోహన్‌రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తున్నటువంటి నారా చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర ప్రజలు మరొకసారి బుద్ధి చెప్పాలని ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సంగయ్య పేట 8వ వార్డు నందు నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా. దార సుధీర్‌కి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలకు మద్దతుగా సిద్ధార్థ రెడ్డి గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గత టిడిపి ప్రభుత్వానికి, జగనన్న ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు.పెత్తందారీ వ్యవస్థను మార్చి ప్రజల వద్దకే పాలన అందిస్తున్న జగనన్న ను మరోసారి సీయంగా చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలకు ఉందన్నారు. మీ ఓటు ద్వారా పెత్తందారీ వ్యవస్థకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, యువ నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్‌గఫార్, పట్టణ అధ్యక్షులు మన్సూర్, వార్డు ఇంచార్జ్ శాలిభాష, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ షేక్షావలి, పట్టణ ఉపాధ్యక్షులు చింతావిజ్జి, ఉపేంద్రరెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్,తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-మంత్రాలయం: నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి పుష్కర ఘాట్లో గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. శ్రీ రాఘవేంద్రస్వామి శ్రీమఠం తుంగ భద్ర పుష్కర ఘాట్‌లో గుర్తు తెలియని మృతుడు వడదెబ్బతో మృతి చెందాడు. పూర్తి వివరాల్లో తెలియాల ఉందని. వారు అన్నారు.

ప్రజ్ఞ కళాశాల విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రజ్ఞకళాశాల విద్యార్థులు జయకేతనం ఎగరవేశారని కళాశాల యాజమాన్యం ప్రజ్ఞ హేమలతరెడ్డి తెలిపారు. జూనియర్ ఎంపీసీలో మౌలిక (460/470)మార్కులు, భవిత 457 మార్కులు, మేఘన 455 మార్కులు, వైష్ణవి 452 మార్కులు, హారిక 450 మార్కులు సాధించారు. అదేవిధంగా జూనియర్ బైపిసి విభాగంలో సాదియా (427/440) మార్కులు, సమీరా 411 మార్కులు సాధించారు. జూనియర్ సిఇసి విభాగంలో మధుమణి (439/500) మార్కులు, రేవతి మరియు మౌనిక, రేష్మాలు 413 మార్కులు సాధించారు.ఇంటర్ సెకండియర్ ఫలితాలలో సిఈసి విభాగంలో టి. ప్రవల్లిక 967 మార్కులు సాధించి నంద్యాల జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది. సాయి కిషోర్ 950 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగములో సోనియా 978 మార్కుల తో ఆళ్లగడ్డ తాలూకా స్థానంలో ప్రథమ స్థానంలో నిలిచారు . పి భార్గవ్ రెడ్డి 977మార్కులు, సలీంపిరా 973 మార్కులు, విశ్వనాథ్ 972 మార్కులు, సృజనా 970 మార్కులు, రేవంత్ రెడ్డి 970 మార్కులు సాధించారు. సీనియర్ బైపిసి విభాగంలో నాగజ్యోతి 964 మార్కులు, వసంత్ 961 మార్కులు సాధించారు.ఈ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం అభినందించారు.

జర్నలిస్టు కూతురు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామానికి చెందిన జర్నలిస్టు కృష్ణమూర్తి కూతురు ఎండీ సునీత శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీలో 973 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఎండీ సునీత ఎమ్మిగనూరులోని దీక్షా జూనియర్ కళాశాలలో బైపీసీ నందు 973 మార్కులతో టాపర్‌గా నిలిచింది. సునీతకు ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఈరన్న,పుల్లయ్య, సోమన్న, భీమన్న, నారాయణ, గురుస్వామి, రామన్న, ఏలియస్, రాజు, మల్లికార్జున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సైకో ముఖ్యమంత్రిని ఇంటికి పంపుదాం-మాజీ ఎమ్మెల్యే కోట్ల

విశాలాంధ్ర-ప్యాపిలి: ఐదేళ్లుగా సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనతో ప్రజలు విసిగిపోయారని కావున రాబోయే ఎలక్షన్లలో సైకో ముఖ్యమంత్రిని ఇంటికి పంపుదామని ప్రజలు నిర్ణయించుకున్నారని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మామిళ్లపల్లె, రాంపురం గ్రామాలలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మా నాయకుడు చంద్రబాబు నాయుడు ఆరు పథకాల మ్యానుఫ్యాస్టును వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి బుగ్గన ఒక బేగంచర్ల కరువు మండలం గా ప్రకటించి మిగతా డోను, ప్యాపిలి మండలాలను కరువు మండలం గా ప్రకటించకపోవడం దురదృష్టకరమని మేము అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు రైతులకు పంట నష్ట పరిహారము, కరువు మండలాలుగా ప్రకటించామని రైతులకు మేము అండగా నిలిచామని ఆమె గ్రామాలలో త్రాగునీటి సమస్య జటిలంగా ఉందని మేము అధికారంలోకి వస్తే తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎలక్షన్లలో ప్రజలు సైకిల్ గుర్తుకే ఓటు వేసి మా కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు యాదవ, గ్రామాల టిడిపి నాయకులు మోహన్, శ్రీనివాసులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : నియోజకవర్గంలో రోజురోజుకు టీడీపీ లోకి వలసల పరంపర కొనసాగుతుంది. అందులో భాగంగా రుద్రవరం మండలం భూమా నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ సమక్షంలో అఖిలప్రియ స్వగృహంలో పార్టీలో చేరారు. రుద్రవరం మండలం టీడీపీ నాయకులు గంగుల పృథ్వీరాజ్ రెడ్డి, గంగుల ప్రహ్లాద రెడ్డి ఆధ్వర్యంలో భూమా నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన రాజు, రవి, నరసింహ, చిన్న ఓబన్న, పెద్ద ఓబులేసు, శ్రీను, సుధాకర్, విజయ్,గోసిపాతుల నరసింహ, ఒక్కెన్న మరియు వారి అనుచర వర్గంతో పాటు 50 కుటుంబాలు భూమా అఖిలప్రియ సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి భూమా అఖిలప్రియ ఆహ్వానించారు. తమను నమ్మి పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. అలాగే తాలూకా టీడీపీ నాయకులు భార్గవ్ రామ్ సమక్షంలో దొర్నిపాడు గ్రామం యాదవ కాలనీకి చెందిన భక్తుల నడిపి వెంకటసుబ్బన్న, బత్తుల కిట్టయ్య, బత్తుల సురేష్, రాచకుంట్ల కుమార్, సారమేకల హుసేని బ్రదర్స్, లింగన్న తదితరులు టీడీపీ లో చేరారు. దొర్నిపాడు నాయకులు భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో వీరు టిడిపిలో చేరడం జరిగింది.

ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పెద్దకడబూరు : ఇంటర్ ఫలితాలు శుక్రవారం వెలువడిన నేపథ్యంలో పెద్దకడబూరులోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పెద్దకడబూరులోని ఏపీ మోడల్ స్కూల్ లో ద్వితీయ సంవత్సరం నుండి 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 74.5 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఇందులో ఎంపీసీలో ఏకే మల్లికార్జున 951 /1000, బైపీసీలో యు గాయత్రి 926/1000, సీఈసీలో కే సువర్ణ 864/1000, ఎంఈసీలో ఎస్ భూమిక 849/1000 టాపర్లుగా నిలిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 71 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 90.15 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఇందులో ఎంపీసీలో విశాలాక్షి 447/470, బైపీసీలో ఉమా మహేశ్వరి 423/440, సీఈసీలో భవానీ 437/500, ఎంఈసీలో నరేంద్ర 417/500 టాపర్లుగా నిలిచారు. ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రంగన్న, అధ్యాపక సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో అనంత అగ్రస్థానం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: అనంత జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. శుక్రవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో తాలూకాలో మొదటి స్థానంలో నిలిచారని అనంత విద్యాసంస్థల అధినేత అనంతరామ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ లో సిఇసి విభాగంలో శిరీష (457/500), గాయత్రి (437), మల్లీశ్వరి (432), పూర్ణచంద్రిక (431) మార్కులు సాధించారన్నారు.. ఎంపీసీ విభాగంలో శివానికా రెడ్డి (426/470) మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్లో బైపిసి విభాగంలో కళ్యాణి (931/1000), రజియా (813), ఎంపిసి విభాగంలో ధరణి (813) అలాగే జయశ్రీ, స్వరూప మంచి ప్రతిభ కనబరచారన్నారు. సిఈసీ విభాగంలో పూజిత (866) తో పాటు బసురున్ మంచి మార్కులు సాధించారన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అనంత జూనియర్ కళాశాల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, చైర్మన్ విజయలక్ష్మి లు అభినందించారు. ఎంసెట్, నీట్ లపై ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులకు తమ కళాశాలలో ఉచిత శిక్షణ అందిస్తామన్నారు. విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు.

బిజెపి నుండి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండలంలోని ఆర్.జంబులదిన్నెలో ఆళ్లగడ్డ వైసీపీ నాయకులు భూమా కిషోర్‌రెడ్డి సమక్షంలో బిజెపి నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం రాత్రి చేరారు. గ్రామానికి చెందిన బాలసుబ్రమణ్యం, కుమార్ రాముడు, గురుమూర్తి, గంగాధర్, వినోద్, వెంకటేష్, నరసింహ, పుల్లయ్య, చిన్న పుల్లయ్య, ప్రసాద్, పవన్ లతో పాటు మరో 50 కుటుంబాలు వైసీపీలో చేరడంతో వారందరికీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించినట్లు కిషోర్ రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బాలిరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, మాజీ గ్రామ సర్పంచ్ ఆవుల రాఘవేంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి

విశాలాంధ్ర -పెద్దకడబూరు: సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బసలదొడ్డి, హులికన్వి గ్రామాల్లో వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రా రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, గ్రామ సర్పంచులు బుద్దా అంజినమ్మ, శివరాం, చిన్న మహాదేవ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలన్నారు. టిడిపి నేతల మాయ మాటలు నమ్మి మరోమారు మోసపోవద్దన్నారు. 2014 ఎన్నికల్లో మోసపూరిత హామీలతో ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మితే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు ఏ ఒక్కటీ పేదలకు అందవన్నారు. మే నెలలో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని, ఎంపీగా బివై రామయ్యను గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, విజయేంద్ర రెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకన్న, అర్లప్ప, మాజీ ఎంపీటీసీ యల్లప్ప,మహాదేవ, వైస్ సర్పంచ్ తిమ్మప్ప, నాగప్ప, డీలర్ తిమ్మప్ప ,వీరేష్, కడబూరి, లక్ష్మన్న, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ వారసులుగా, రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : భారత రాజ్యాంగ నిర్మాత, బి.ఆర్. అంబేద్కర్, వారసులుగా అయన ఆశయాలను పాటించి, రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని, కర్నూలు వైసీపీ అభ్యర్థి, %ూాఎం%. ఇంతియాజ్ అన్నారు. శుక్రవారం బి ఏ ఎస్, కల్యాణమండపంలో, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, మాదిగల సింహగర్జన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన ఇంతియాజ్ మాట్లాడుతూఅంబేద్కర్, ప్రపంచానికి ఆదర్శ ప్రాయుడ ని అన్నారు. ఎటువంటి వసతులు లేని ఆ కాలంలో, వివక్షకు గురి ఆయినా, పట్టు వదలకుండా, కష్టపడి చదివి, ఎన్నో డిగ్రీలను సాధించి, రాజ్యాంగ నిర్మాత అయ్యాడని అన్నారు. తాను, %ఞూూ% అధికారిని, కావడానికి, బాబా సాహెబ్ అంబేద్కరను స్ఫూర్తి గా తీసుకున్నానని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. తాను కృష్ణ జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు, అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాన్ని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ అన్నప్పుడు, నగరం నడిబొడ్డున స్థలాన్ని కేటాయించామని అన్నారు. ఈ రోజు దేశం లోనే 124 అడుగుల ఎత్తు గల, విగ్రహాన్ని ఏర్పాటుచేసి, పర్యాటక స్థలంగా రూపు దిద్దుకుందన్నారు. తాను శాసన సభ్యుడిగా గెలిస్తే, %వీ=జూం% డిమాండ్లను, అసెంబ్లీ లో వివిపించి, ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతామన్నారు.జై భీమ్ కార్య కర్త లందరు, ఎన్నికలల్లో రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అందించిన ఓటు హక్కుని ఉపయోగించుకుని, సేవ చేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని, అన్నారు. మీ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమం లో %వీ=ాం%, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ అంటేనే అభివృద్ధి

విశాలాంధ్ర-కోసిగి : తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి పార్టీ అని మంత్రాలయం కూటమి అభ్యర్థి ఎస్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జుమ్మాలదిన్నె,గౌడ్లల్లు,నేల కోసిగి , వందగల్లు , దుద్ధి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పార్టీ టిడిపి అని టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి మరియు గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఒక అవకాశం అని చెప్పి జగన్ రాజధాని లేకుండా చేశాడని మరో అవకాశం ఇస్తే రాష్ట్రం లేకుండా చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, జ్ఞానేష్, నర్సిరెడ్డి, బి.టి.పద్మ, తలారి హనుమంతు, ఈరన్న, హనుమయ్య, నల్లన్న, నారాయణ, మారెన్న, పంపాపతి, లక్ష్మన్న, దేవా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అద్భుత ఫలితాలు సాధించిన రవీంద్ర.. శ్రీకృష్ణ విద్యార్థులు

విశాలాంధ్ర-కర్నూలు : ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఇంటర్ ఫలితాలలో రవీంద్ర మరియు శ్రీకృష్ణ జూనియర్ కళాశాలలు అద్భుత ఫలితాలు సాధించాయి. సీనియర్ ఎంపీసీ విభాగంలో బి .హిమ చంద్ర 985 ,కె.రాహితి మేఘన 985, సాయి యశోద 984, బైపీసీ విభాగంలో ఎస్. సుమయ హఫ్స 985 ,సనా సమ్రీన్ 982 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో కె. రాజేశ్వరి 463, బి.శివమనీషా 462 , బైపిసి విభాగంలో అర్సియా సుల్తానా 431, బి. ఉషారాణి 431 మార్కులు సాధించి కళాశాలల టాపర్లుగా నిలిచారు. ఈ అద్భుత ఫలితాలు సాధించడానికి కృషిచేసిన అధ్యాపక బృందాన్ని రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ జి. పుల్లయ్య చైర్మన్ జి. వి.యం. మోహన్ కుమార్ ,ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి , కళాశాల సమన్వయకర్త సురేంద్ర రెడ్డి అభినందించారు .అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-తుగ్గలి: రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం పరీక్షా ఫలితాలలో తుగ్గలి అనసూయ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు, కస్తూరిబా కళాశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు.శుక్రవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో అనసూయ కళాశాలకు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులు 63 శాతం ఉత్తీర్ణత సాధించారని,ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు 76% ఉత్తీర్ణత సాధించారని ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్ అన్వర్ భాష తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్ మొదటి మరియు ద్వితీయ సంవత్సరంలో ప్రతిభ చాటిన విద్యార్థులను అనసూయ కళాశాల కరస్పాండెంట్ గుర్రాల వెంకటరెడ్డి,డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ తిప్పయ్య, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్ అన్వర్ భాష మరియు బోధన సిబ్బంది విద్యార్థులను అభినందించారు.అదేవిధంగా కస్తూరిబా కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలలో 63% ఉత్తీర్ణత,ద్వితీయ సంవత్సరంలో 73% ఉత్తీర్ణత విద్యార్థులు సాధించాలని కేజీబీవీ ఎస్ఓ షాహిన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఓ మాట్లాడుతూ విద్యార్థులు ముందు ముందు రాబోయే పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు తీసుకుని వచ్చి ఉన్నత స్థాయిలో నిలవాలని వారు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, కళాశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అంటేనే అభివృద్ధి

విశాలాంధ్ర-కోసిగి : తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి పార్టీ అని మంత్రాలయం కూటమి అభ్యర్థి ఎస్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జుమ్మాలదిన్నె,గౌడ్లల్లు,నేల కోసిగి , వందగల్లు , దుద్ధి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పార్టీ టిడిపి అని టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి మరియు గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఒక అవకాశం అని చెప్పి జగన్ రాజధాని లేకుండా చేశాడని మరో అవకాశం ఇస్తే రాష్ట్రం లేకుండా చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.